www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | సోమవారం | 21 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00






# పోలీస్ అమరవీరులకు జోహార్లు



## త్యాగాలకు సిద్ధమైతేనే నాయకులౌతారు

- ఐ ఎస్ బీ విద్యార్థులంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు
- న్యూయార్క్, పారిస్, లండన్ నగరాలతోనే మాకు పోటీ
- ఒలింపిక్స్లో తెలంగాణకు పతకాలే మా లక్ష్యం
- ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : జీవితంలో గొప్ప పనులు చేయాలంటే కొంత రిస్క్ తీసుకోవాలని, రిస్క్తీసుకోకుండాలక్ష్యాలను సాధించలేమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి  అన్నారు. మంచి నాయకుడిగా ఎదగాలంటే ధైర్యం, త్యాగం కీలకమైన అంశాలన్నారుఐ ఎస్ బి నిర్వహించిన నాయకత్వ సదస్సు 2024 లో పాల్గొన్న ముఖ్యమంత్రి ౦ లీడర్ షిప్ ఇన్ న్యూ ఇండియా అంశంపై ప్రసంగించారు. హైదరబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా నిలబెట్టడంలో అందరి సహకారం కావాలని సదస్సులో కోరారు. దేశంలోని నగరాలతో కాకుండా, న్యూయార్క్, ప్యారిస్, టోక్యో , సియోల్ వంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని కోరుకుంటున్నట్టు ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఐఎస్బీ విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లు అని, తెలంగాణను ట్రిలియన్ ఎకానమీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యసాధనలో సహకరించాలని, వెళ్లే ప్రతి చోట తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని సూచించారు.రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్ నగరాన్ని దేశానికి ఒక రోల్ మాడల్ గా, గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దాలన్నదే తమ ఆలోచన అని ముఖ్యమంత్రి  చెప్పారు.

## రేవంత్ రెడ్డీ... నీ వెంటపడుతూనే ఉంటాం

### - హరీశ్ రావు

- పేదల ఇళ్లు కూలగొడితే ఊరుకునేది లేదన్న హరీశ్ రావు
- పేదల కోసం చావడానికైనా సిద్ధమని ప్రకటన
- తెలంగాణ కోసం తెగించి పోరాడామని వెల్లడి
- నీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు అంటూ రేవంత్ రెడ్డిపై ఫైర్



హైదరాబాద్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తన విమర్శల దాడిని కొనసాగించారు. బుల్డోజర్ ఎక్కిస్తే, పేదల కోసం చావడానికైనా సిద్ధమని ప్రకటించారు. పేదల ఇళ్లు కూలగొడితే ఊరుకునేది లేదు... నీ వెంట పడుతూనే ఉంటాం అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "మూసీ సుందరీకరణకు అడ్డువస్తే నన్ను, కేటీఆర్ ను బుల్డోజర్ల కిందేసి చంపేస్తాడట! మిస్టర్ రేవంత్ రెడ్డీ... నువ్వు చంపుతానన్నా, నువ్వు కేసులు పెడతానన్నా మేం భయపడేది లేదు... అట్లా భయపడే వాళ్లమైతే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేవాళ్లం కాదు! కేసీఆర్ గీసిన గీతలో, ప్రాణాలకు తెగించి, కేసులకు భయపడకుండా పోరాడాం కాబట్టే తెలంగాణ తీసుకువచ్చాం. ఇవాళ నీ తాటాకు చప్పుళ్లకు భయపడతామా!" అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో రైతుబంధు రావడం లేదని, ప్రభుత్వంపై పోరాటం చేయాలని హరీశ్ రావు పిలుపునిచ్చారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారని, రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని పేర్కొన్నారు.




TELANGANA STATE POLICE
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం..
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోలీస్ అమరవీరుల
సేవలను జాతీ ఎప్పుడు మరువదు..
అమరుల స్ఫూర్తితో పోలీసు ఉద్యోగులు తమ విధి నిర్వహణకు
పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ..
విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు
పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా
ఘన నివాళులు..
కిషన్ నాయక్ తాజా మాజీ ఎంపీటీసీ మాచేపలి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కొండాపూర్ మండలం


TELANGANA STATE POLICE
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం..
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోలీస్ అమరవీరుల
సేవలను జాతీ ఎప్పుడు మరువదు..
అమరుల స్ఫూర్తితో పోలీసు ఉద్యోగులు తమ విధి నిర్వహణకు
పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ..
విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు
పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా
ఘన నివాళులు..
సిహెచ్ నరసింహులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారం

# పట్టా భూమిలో నుండి అక్రమంగా దారి వేయడానికి ప్రయత్నించిన పక్క రైతులు

**- రహదారి వేస్తే సుమారు 25 లక్షల ఆస్తి నష్టం - భూ యజమాని అనుమతి లేకుండా అక్రమంగా దారి - అధికారులను ఆశ్రయించిన భూ యజమానులు - న్యాయం జరగకపోతే మరణమే శరణం అంటున్న యువరైతు**

పుల్కల్,సెప్టెంబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి ఉమ్మడి పుల్కల్ మండలంలోని శివం పేట గ్రామ భూ యజమాని అనుమతి లేకుండా అన్యాక్రాంతంగా మామిడి తోటలో నుండి రూ 25 లక్షల విలువైన పట్టా భూమిలో నుండి అన్యాక్రాంతంగా ఎవరు లేని సమయం చూసి చేతికి వచ్చిన మామిడి తోటలో నుండి మామిడి చెట్లను సైతం జెసిబి సహాయంతో పీకి వేసి అందులో నుండి రోడ్డు వేయడానికి ప్రయత్నించారు ఇట్టి విషయాన్ని భూ యజమాని కుమ్మరి రామచెంద్రయ్య కు తెలియడంతో తన పట్టా భూమి దగ్గరకు వెళ్ళిచూడగా తన అనుమతి లేకుండా తన పట్టా భూమి లి నుండి దౌర్జన్యం గా చెట్లు పీకేసి రోడ్డు వేయడానికి ప్రయత్నించే వారిని ప్రశ్నిస్తే అంతా మా ఇష్టం ఎక్కువ మాట్లాడితే నీ అంతు చూస్తాం అంటూ వెక్కిరించడమే కాకుండా దాడి కి సైతం దిగడంతో అంతలోనే భూ యజమాని భయపడి అక్కడికి వెళ్లి 100 కు ఫోన్ చేయ గా వెంటనే అక్కడికి పోలీసుల వచ్చే వాహనాన్ని గమనించిన తోటి పక్క రైతులు జేసిబిని ట్రాక్టర్ డ్రోజర్ ను ఒకసారి గా ఊటవుటిగా అక్కడి నుండి వారి వాహనాలను అక్కడి నుండి తీసుకెళ్లారు. ఎక్కడ జరిగిన సంఘర్షణను చూసి పోలీసులు ఫోటోలు మరియు వీడియోలు తీసుకొని ఇరువురిని విడిపించారు. విలువైన మామిడి చెట్లు మరియు టేకు చెట్లు వేప చెట్టును సైతం జెసిబి సహాయంతో పీకి వేయడం వల్ల అట్టి చెట్ల విలువ సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని అట్టి రైతు విలేకరుల ముందు కంటతడి పెట్టారు ఇట్టి విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క అధికారి ఇంతవరకు చరలు తీసుకుపో పోవడం ఎంతవరకు సమంజసం అని ఆ రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఎవరైతే రామచంద్రయ్య సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని అన్యాక్రాంతంగా చెట్లను నరికిన వారిపై వారిపై కేసు నమోదు చేసి నష్టపోయిన రైతుకు వారి వద్ద నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆత్మహత్యకు పాల్పడతామని శివంపేట గ్రామానికి చెందిన ఆ రైతులు రామచెంద్రయ్య, లక్ష్మయ్య వారి మనోవేదనను వ్యక్తం చేశారు.



నష్టపోయిన యువ రైతు రామచెంద్రయ్య

కుమ్మరి రాంచంద్రయ్య భూమి సర్వే నెం. 103/17, విస్తీర్ణం: 0-34 గుంటలు, సర్వే నెం. 103/3, విస్తీర్ణం: 1-00 ఎకరం భూమి కలదు.ఇట్టి భూమిలో అల్లనేరడి, టేకు, చింత, వేప, మునుగ, జామ, బాదాం చెట్టు ఉన్నాయి. తేది: 08-10-2024 రోజున కుమ్మరి ప్రవీన్, కుమ్మరి ఎల్లయ్య, కుమ్మరి శేఖర్, కుమ్మరి లింగమయ్యా. శివ్వంపేటకు చెందిన వారు నా పొలం నుండి వారి పొలానికి దారి ఉందని దౌర్జన్యంగా ట్రాక్టర్ డోజర్ నెం. టిఎస్15 యుఇ7624తో పై తెల్పిన చెట్లను పూర్తిగా తొలగించి దారి చేయడానికి తొలగించినారు. నేను అడ్డుకోబోతే నాపై దాడి చేయడానికి ప్రయత్నిస్తే నేను అక్కడి నుండి పారిపోయి పుల్కల్ ఎస్.ఐ. గవినతి పత్రం ఇచ్చినాను. మరుసటి రోజు ఉదయం జెసిబితో చెట్టు పీకుతుంటే నేను వెళ్ళి అడ్డుపడినాను. నాపై దాడి చేయడానికి వస్తే నేను 100 నెంబరుకు డయల్ చేసినాను. పోలీసులు రావడం చూసి జెసిబిని తీసుకుని వెళ్ళిపోయినారు. పోలీసులు విచారణ చేసి ఫోటోలు తీసుకొని వెల్లినారు. నేను వెంటనే పుల్కల్ ఎస్.ఐ. గారి వద్దకు వెళ్తే నేను మాట్లాడుతానని అన్నాడు. కాని ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చెట్లు తీసివేయడంతో చాలా నష్టం వచ్చింది.నాకు తమరికి విన్నవించునది ఏమనగా నాపై దయతలంచి నా పొలంలోని పై తెల్పిన చెట్లు తొలగించి, నాపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించిన పై తెల్పిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని, నాకు న్యాయం చేసి నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయగలరు లేదా మాకు మరణమే శరణం అని ఆ యువ రైతు రామచెంద్రయ్య ఆవేదనను వ్యక్తం చేశారు.



---

# పేరుకే రెడ్డి టిఫిన్ సెంటర్

**అసలు భాగవతం రాత్రి 10 గంటల తర్వాత స్టార్ట్ అవుతుంది. ఇదేంటని సందేహాలు వస్తున్నాయా? రాత్రి 10 గంటల తర్వాత అక్రమ మద్యం అమ్మకాలు పట్టించుకోని అధికారులు యువత 10 గంటల తర్వాత రెడ్డి హెూటల్ కు అలవాటయి మద్యం కొనుగోలు చేసి యాక్సిడెంట్లకు ప్రధాన కారణం ఈ రెడ్డి హెూటల్**




పోతిరెడ్డిపల్లి సంగారెడ్డిఅక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : పూర్తి వివరాల్లోకెళ్తే సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్డులో ఉన్నటువంటి రెడ్డి హెూటల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి వైన్స్ అన్ని రెస్టారెంట్లన్నీ బందు అయిన తర్వాత ఈ రెడ్డి మద్యం అమ్మకాలకు ప్రత్యేకంగా నిలుస్తుంది. వైన్సులు క్లోజ్ అయినయా చాలు రెడ్డి హెూటల్ ఓపెన్ అవుతుంది. అప్పుడు వెంటనే యువకులు 18 వయసు సంవత్సరాల నుంచి 35 ,45 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరి రెడ్డి హెూటల్ కు వచ్చి ఇక్కడ బీర్లు క్వాటర్లు తీసుకొని వెళ్లి తప్ప తాగి రోడ్డుపైన యాక్సిడెంట్లు కావడానికి ప్రధాన కారణం ఈ రెడ్డి హెూటల్. ఇంత జరుగుతున్న కాని సంగారెడ్డి జిల్లా కేంద్రమైన ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారు. లంచాలు తీసుకొని వదిలేస్తున్నారా? అని క్యూస్షన్ మార్క్ మిగిలింది. ఈ రెడ్డి హెూటల్ ద్వారా ఏమైనా లంచాలు తీసుకొని చేతులు దులుపుకొని మీ పని మీరు చేసుకోనని వదిలేస్తున్నారా ఒకసారి సంగారెడ్డి పట్టణ ప్రజలు రూరల్ ప్రజలు ఆలోచన చేయాల్సిన విషయం ఇది. తమ పిల్లలు ఇంకా ఇంటికి ఎప్పుడు వస్తారు అని ఎదురు చూస్తున్నా తల్లిదండ్రులకు ఈ రెడ్డి హెూటల్ ప్రధాన సమస్యగా గుప్త వయసులో ఉన్న యువకుల తల్లిదండ్రులు మెతుకు సీమ పత్రిక ద్వారా తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. మెతుకు సీమ చేసిన ఆపరేషన్లు అసలు నిజాలు మొత్తం బయటికి వచ్చాయి. అటువైపు వైన్సులు బంద్ అయ్యాయి రెస్టారెంట్లు బందయ్యాయి కానీ వెంటనే ఒక గేటు తెరవబడింది. అదే రెడ్డి హెూటల్ గేట్ అందులో ఉంది ఒక ఫ్రిడ్జ్ ఆ ఫ్రిడ్జ్ లో ఉన్నాయి బీర్ బాటిల్స్ క్వాటర్ బాటిల్స్ ఒక బీర్ వైన్స్ లో 160 రూపాయలు ఉంటే రెడ్డి హెూటల్ లో మాత్రం 190 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రాబ్లమ్ ఏం లేదు కదా వాటర్ అయినా బీరైన 30 నుంచి 40 రూపాయల కమిషన్ తీసుకొని ఇష్టానుసారంగా సంగారెడ్డి జిల్లా పట్టణాన్ని నాశనం చేస్తున్న రెడ్డి హెూటల్. ఇప్పటికైనా నిజమైన ఎక్సైజ్ అధికారులు కానీ సంబంధిత అధికారులు కానీ వారి డ్యూటీ సక్రమంగా చేస్తే సంగారెడ్డిలో ఇలాంటి సంఘటనలు జరగవని తమ పిల్లలు బాగుపడతారని మెతుకు సీమ పత్రిక ద్వారా సంగారెడ్డి పట్టణ యువకుల తల్లిదండ్రులు తమ గూడు వెల్ల బోసుకుంటున్నారు. దేనికి తోడు మద్యం తాగిన వెంటనే పాన్ షాప్ లలో సిగరెట్లు తాగి ఆ సిగరెట్లలో ఉన్న నికోటిన్ 10వ పదార్థం ద్వారా మెదడు ఉత్తేజపరిచి ఎన్ హెచ్ 65 జాతీయ బైకులు ఇష్టానుసారంగా నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎక్సైజ్ అధికారులు పోలీసు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఈ రెడ్డి హెూటల్ యజమాన్యంపై చర్యలు తీసుకొని హెూటల్ ను పూర్తిస్థాయిలో మూసివేసి వీరు పైన తగు చర్యలు తీసుకోవాలని యువకుల తల్లిదండ్రులు సంగారెడ్డి పట్టణ ప్రజలు పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు సంగారెడ్డి చౌరస్తా ప్రజలు మెతుకు సీమ పత్రిక ద్వారా తమ గోడును వెల్లబోసుకున్నారు.




# సీపీఎం మహాసభల్లో ఆకట్టుకున్న పీఎన్ఎం కళాకారులు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- మహాసభల్లో హైలెట్ గా నిలిచిన కళాకారుల ఆటా పాటా..
- ఫ్యామిలీ లో భార్యాభర్తలు ఇద్దరు డెలిగేటుగా ఎన్నిక..





సంగారెడ్డి కరస్పాండెంట్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : సీపీఎం జిల్లా మూడో మహాసభల్లో ప్రజానాట్య మండలి కళాకారులు ఆకట్టుకున్నారు. 19, 20 తేదీల్లో నిర్వహించిన సమావేశాల్లో ప్రజల కష్టాలు ఉట్టిపడేలా ఉండేలా పాటలు పాడి ఆకట్టుకున్నారు. 19వ తేదీన జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో కళాకారుల డప్పుదరువులు చూపురులను ఆకట్టుకున్నాయి. అదే విధంగా ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు ప్రజల సమస్యలను ఏకరువు పెడుతూ ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను వివరిస్తూ పాటలు పాడడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. సీపీఎం జిల్లా మహాసభల్లో కళాకారుల ఆటాపాటా ఆకట్టుకున్నాయి. పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి నాగభూషణం, మదినం ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డీ



నారాయణఖేడ్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : కామారెడ్డి జిల్లా గోపాల్ పేట్ గ్రామానికి చెందిన ఎండీ . నస్రీన్ బేగం గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 20,000 రూపాయల చెక్కును వారి భర్త ఎండీ . ఇమ్రాన్ గారికి అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డిపి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ నిషేధిత మూడు ముక్కలాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకొని స్పెషల్ టాస్క్ఫోర్స్ పోలీసుల దాడులు.. రూపాయలు 91,270/- సీజ్





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు.. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఈ దాడులలో భాగంగా ఈ రోజు పటాన్ చెర్వు మండలం ఇంద్రేశం గ్రామంలో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వంచే నిషేదించిన మూడు ముక్కలాట (పేకాట) ఆడుతున్నారని సమాచారం అందిన వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు అక్కడికి చేరుకొని, పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూపాయలు 91,270 మరియు పేకాటకు వినియోగించిన కార్డ్స్ సీజ్ చేసి, తదుపరి విచారణకై పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ కు తరలించారు. 1.కుంస నర్సింగరావు తండ్రి జియ్యన్న, వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: మేస్త్రీ, నివాసం: కిష్టారెడ్డిపేట, పటాన్చెరు. 2. కుంచాల.వెంకటేశ్వర్ తండ్రి అంకమ్మ, వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ నివాసం ఇంద్రేశం, 3. కుంచాల పోతురాజు తండ్రి అంకయ్య, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం ఇంద్రేశం, పటాన్చెరు 4. తేనీరు అంకంరాజు తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం ఇంద్రేశం, పటాన్చెరు 5. ఖాసిం తండ్రి మస్తా, వయస్సు: 31 సంవత్సరాలు , వృత్తి : వ్యాపారం, నివాసం పటాన్చెరు 6. తేనీరు హరిబాబు తండ్రి నాగయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం వనస్థలిపురం, హైదరాబాద్.

---

# రైతు భరోసా ఇస్తామంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

**- సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా చింత ప్రభాకర్ ఆదేశానుసారం బిఆర్ ఎస్ శ్రేణులు నిరసనలు**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేసిందంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల అనుసారం నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసనలు, సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిష్టిబొమ్మల దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాస్యాస్పదంగా మాట్లాడం సరికాదు అన్నారు. రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగట మాడుతుందని , రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బాగుపడలేదు అన్నారు. రైతు భరోసా ఎగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని ,రైతు భరోసా ఇచ్చేంత వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

---

# ఇర్ఫానిదర్గా 22 వ ఉర్సు ఉత్సవాల సందర్భంగా అఖిలభారత కవి సమ్మేళనం




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణ శివారులోని శిశుమందిర్ పాఠశాల ముందుగల ఇర్ఫాని దర్గా ఆవరణలో అక్టోబర్ 22 వ తారీకు నుంచి 22 వ ఇర్ఫాని ఉరుసు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని దర్గా పీఠాధిపతి హకిమ్ ఉమర్ బిన్ అహ్మద్ మీడియాతో తెలిపారు.ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి మాట్లాడుతూ మౌలాన్ అలాజ్ హాబాబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజీ తన 108 సంవత్సరాల జీవితకాలంలో ఇంతవరకు సన్మార్గము,నీతి నిజాయితీ, మోక్షం,భక్తి ఆరాధన బోధించారు అని తెలిపారు.ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉర్సు ఉత్సవాలలో కుల మతాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్,నిజామాబాద్, అదిలాబాద్ మెదక్,సిద్దిపేట్ మరియు తెలంగాణ ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక,మహారాష్ట్ర ల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు.అక్టోబర్ 22వ తారీఖున స్థానిక జామీయ మసీదు జిల్లా జైలు దగ్గర నుంచి సాయంత్రం 5 గంటల నుంచి సంగారెడ్డి ప్రధాన రహదారుల గుండా గంధం ఊరేగింపు జరుగుతుందని గంధం ఊరేగింపు అనంతరం రాత్రి 8 గంటల సమయంలో ఇర్ఫాని దర్గా ఆవరణలో గంధారాధన కార్యక్రమం ఉంటుంది.ఈ గంధరాదన కార్యక్రమం తర్వాత రాత్రి 9 గంటలకు దర్గా ప్రాంగణంలో అఖిల భారత కవి సమ్మేళనం ఉంటుందని ఈ అఖిల భారత కవి సమ్మేళనంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ కవులు నవాజ్ దియోబంది, ఆజం షాకెరి(ఢిల్లీ),వాహెద్ అన్సారి(మాలేగావ్), షేక్ అహ్మద్ జియా(బోధన్),ఇర్షాద్ అంజుమ్(మాలేగావ్),తదితర ప్రముఖ కవులు పాల్గొంటారని సంగారెడ్డి ఇరాని దర్గా పీఠాధిపతి హకిమ్ ఉమర్ బిన్ అహ్మద్ తెలిపారు.కావున తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అందరూ ఆశీర్వచనాలు పొంది అలాగే ఈ ఉర్సు ఉత్సవాలకు భక్తులు అందరూ పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి అని ఇర్ఫాని ఉర్సు కమిటీ సభ్యులు మీడియాతో తెలిపారు.

# స్పెషల్ ఆఫీసర్ల ఫోన్ కాల్స్ కు బయపడవద్దు

**- సీబీఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, ఈడీ అని వచ్చే ఫోన్ కాల్స్ కి బయపడాల్సిన పనిలేదు**

**- సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చెయ్యండి**

**- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణు గోపాల్ రెడ్డి**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : మీ కుమారుడు, కూతురు మా కస్టడీ లో వున్నారు, అరెస్ట్ అయ్యారు అంటూ స్పెషలాపీసర్ల పేరుతో వస్తున్న కాల్స్ కు బయటపడద్దని సంగారెడ్డి జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణు గోపాల్ రెడ్డి అన్నారు. అరెస్టు చేశాం, వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని వచ్చే ఇలాంటి కాల్స్ రిసీవ్ చేసుకుంటే భయపడాల్సిన అవసరం లేదన్నారు. సీబీఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, ఈడీ అని వచ్చే ఫోన్ కాల్స్ కి అస్సలు బయపడవద్దన్నారు. పోలీస్ కానీ మరే ఇతర ధర్యాప్తు సంస్థలు డబ్బు అడగరని, అంతేకాకాకుండా ఎలాంటి హడావుడి కుడా చెయ్యరని, కేవలం అప్రమత్తం గా వుంటే సరిపోతుందన్నారు. కేసు లేకుండా వదిలెయ్యాలంటే డబ్బు పంపండి అనే కాల్స్ వస్తే బయపడదద్దని సూచించారు. అదే విధంగా ఇన్వెస్ట్మెంట్ మోసాల్లో మనం డబ్బులు చెల్లించడమే తప్ప విత్డ్రా చేసుకునేందుకు అవకాశం ఉండదని, ఒకవేళ ఉన్నా కేవలం రూ.5 వేలలోపే ఉంటుందని, ఆపైన మీరు ఎంతపెట్టినా మోసపోతున్నట్టే లెక్క అన్నారు. కాబట్టి అధిక లాభాల కోసం ఎవరూ ఆశ పడకూడకుండా, ఆన్లైన్ వ్యాపారాలు, ఇన్వెస్ట్మెంట్ల జోలికి వెళ్లకూడదన్నారు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మోస పోయామని తెలిసిన వెంటనే 1930 నంబర్కు ఫిర్యాదు చేయాలని, లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చెయ్యాలన్నారు. సైబర్ నేరాల్లో దొంగిలించిన మొత్తాన్ని తిరిగి పొందేందుకు సైబర్క్రైమ్పై గోల్డెన్ అవర్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు సొమ్ము పోగొట్టుకున్న తర్వాత నిమిషాల వ్యవధిలో 1930కి కాల్ చేయడం ద్వారా లేదా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులు ఆపేందుకు వీలు ఉంటుందన్నారు. సైబర్ క్రైమ్ లో డబ్బులు పొగొట్టుకుంటే గోల్డన్ అవర్ లో ఫిర్యాదు చేయాలి..డబ్బు పోగొట్టుకున్న తర్వాత మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పేర్కొంటారని సైబర్ క్రైమ్ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బాధితులు 1930కి కాల్ చేయడం ద్వారా లేదా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయడం ద్వారా మొత్తం పోగొట్టుకున్న తర్వాత నిమిషాల్లో ఫిర్యాదును నమోదు చేస్తే ,తక్షణ రిపోర్టింగ్ ద్వారా నిందితుల బ్యాంక్ ఖాతాలు లేదా డిజిటల్ వాలెట్లలో మోసం మొత్తాన్ని స్తంభింపజేసే అవకాశాలను గణనీయంగా ఉంటాయన్నారు. తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా బాధితులకు రీఫండ్ను సులభతరం అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ బాధితులు సైబర్ మోసాలకు పాల్పడి డబ్బులు పోగొట్టుకుంటే వీలైనంత త్వరగా ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ మోసానికి గురయినవారు త్వరగా ఫిర్యాదు చేయకుంటే కేసును నివేదించడంలో ఆలస్యం అవుతుందని, పోలీస్ లేదా బ్యాంకు నోడల్ యొక్క ప్రభావాన్ని తగ్గిస్తుందని, ఇది దొంగిలించబడిన డబ్బును తిరిగి పొందడం కష్టతరం చేస్తుందన్నారు. అందుకే సైబర్ మోసగాళ్లు ఎవరినైనా టార్గెట్ చేస్తే 1930 కి కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చెయ్యాలని తెలిపారు.

---

# రైతు భరోసాను వెంటనే రైతులకు అందించాలి

**- ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



వట్ పల్లి,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : వట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌ.శ్రీ.కేటిఆర్ పిలుపుమేరకు, స్థానిక మన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు ఆదివారం వట్ పల్లి మండల కేంద్రంలో రైతు భరోసా డబ్బులు వేయకుండా తెలంగాణ రైతులను మోసం చేసినందుకు నిరసనగా ఈ సందర్బంగా వరము చెర్మెన్ వీరారెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీరావు, మాట్లాడుతు రైతు భరోసా డబ్బుల ను ఎకరాకు 7500/– రూ "ల చొప్పున తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి రైతుకు వెంటనే వేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అలాగే రెండు లక్షల పైన ఉన్న రైతులకు వెంటనే రైతు ఋణ మాఫీ చేయాలనీ తెలిపారు. లేని పక్షంలోబి ఆర్ ఎస్ పార్టీ తరపున ప్రభుత్వం పై మరింత వత్తిడి తెచ్చే విదంగా మా నిరసన కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్బంగా ప్రభుత్వని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అద్యక్షుల అశోక్ గౌడ్, పిఎసిఎస్ చెర్మెన్ వినోద్ గౌడ్, మండల సర్పంచ్ లు ఫోరం మాజీ అధ్యక్షులు బుద్ధిరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం మాజీ అద్యక్షులు నర్సింలు, మార్కెట్ మాజీ డైరెక్టర్ల మధు, శ్రీనివాస్ గౌడ్ , అప్పారావు, మాజీ సర్పంచ్ లు రాజేశ్వర్ గౌడ్, సంగమేశ్వర్, ప్రభాకర్, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

---

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మండలం అబ్బేంద గ్రామానికి చెందిన హైమద్ కుమారుని వివాహ వేడుకకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షట్కర్, మాజీ ఎంపీటీసీలు ముజామిల్, వెంకట్ రెడ్డి, సంజీవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు కురుమ,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్ లు జైపాల్ రెడ్డి, ఏక్నాథ్, నాయకులు వీరేశం సెట్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు





జహీరాబాద్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపు మేరకు ,మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశానుసారంలి ,నిన్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఆర్టీసి బస్ స్టాండ్ మెయిన్ రోడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాటను తప్పినందుకు ఈ వర్షాకాలం రైతు బందును ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తారీఖున 7500 రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి లిఈ వర్షాకాలం రైతు బంధు మొత్తానికే ఇవ్వట్లేదు అని చావు కబురు సల్లగా చెప్పినట్లు నిన్న మంత్రిగారి ప్రకటించడం సిగ్గుచేటు అని , ఆరు గ్యారెంటులు అములు చేస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతూ కాలయాపన చేయడం సరికాదని , ఇందిరమ్మ ప్రజాపలనాలో రైతులకు రైతు బరోసా లేదు ,వృద్ధులు, వికలాంగులకు,ఒంటరి మహిళలకు 4వేల రూపాయలు పెంచుతాం అన్న పెన్షన్ లేదు , ప్రతి మహిళ కు 2,500 వారి కాతల్లో జమ చేస్తామని. చేయడం లేదని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ జుట మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి పది నెలలు గడిచిపోయిన ఇంత వరకు అమలు చేయడం లేదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ , కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు , పి ఏ సి ఎస్ చైర్మన్ లు ప్రవంతి అరవింద్ రెడ్డి మచెందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,మాజి న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి,మాజి మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ,మాజి సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజి డైరెక్టర్ లు ,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు , కమిటీ సభ్యులు మండల పార్టీ కమిటీ సభ్యులు మాజి సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,కమిటి సభ్యులు ,బి అర్ ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఘర్షణలో ఇద్దరు మహిళలకు గాయాలు



పుల్కల్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ మండలం శివంపేట్ గ్రామం లో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో గ్రామంలో ఇద్దరు మహిళలపై దాడులు చేయడం జరిగింది ఈ దాడుల్లో భాగంగా ఇద్దరు ఆడవాళ్ళని కొట్టడం జరిగింది ఇద్దరు మహిళల పై దాడి చేయడంతో గొడవలో ఈ ఘర్షణలో దుర్గమ్మ అనే పేషెంట్ కు చెయ్యి విరగడం జరిగింది.బేబీ బేబీ 30 సంవత్సరాల యువతీకి తలకు బలమైన బలమైన గాయం కావడం జరిగింది వీరిద్దరిని సంగారెడ్డి 108 అంబులెన్స్ సిబ్బంది అయినా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి పైలట్ రవీందర్ లాల్ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# ఘనంగా నిండు కలశాల ఊరేగింపు మహోత్సవం







రాయికోడ్,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవంలో భాగంగా ఆదివారం మూలవిరట్ ఆంజనేయస్వామికి మాన్యుసూక్తముచే అభిషేకం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో భజన చేసుకుంటూ ప్రతి ఇంటినుండి మహిళలు నిండుకలశాలను తీసుకువచ్చి డప్పుచప్పుళ్ల మధ్య పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి దేవిదేవతలకు అభిషేకం చేయడం జరిగింది, అలాగే అర్చకులు స్వస్తి వాచనము, మంటప దేవత హోమం,మహా గణపతిహోమం,పురుషాసుక్త,శ్రీసూక్త రుద్ర,మాన్య హోమం,దేవత విగ్రహాలకు స్థాపాణము,శ్యయది వాసము,పుష్ప పలది వాసము,మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# సి డి సి చైర్మన్ గాడిల రాం రెడ్డి ని సన్మానించిన రైతులు



సదాశివపేట,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : గడీల రాం రెడ్డి ని మిలిగిరి పేట రైతులు సన్మానించారు మన సదాశివపేట మండలంలో చెరుకు పంట విస్తీర్ణాన్ని పెంచడానికి కృషి చేయమని తెలియజేశారు దానికి సీడీసీ చైర్మన్ రాం రెడ్డి గారు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంతవరకు మన మండలంలో చెరుకు పంట విస్తీర్ణతో పాటు దానికి కావలసిన సదుపాయాలను కల్పిస్తానని రైతులకు తెలిపారు ఇందులో మెలిగిరిపేట మాజీ సర్పంచ్ రాం రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి రైతులు శివారెడ్డి నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆనంద్ రెడ్డి ఆంజనేయులు మాలే మహేందర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఏగవేతపై బీ ఆర్ ఎస్ పార్టీ నిరసన

**- రైతుల పక్షాన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై భవిష్యత్ లో ధర్నాలు నిరసనలు చేస్తూ ఉద్యమం చేస్తామన బీ ఆర్ ఎస్ నాయకులు**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలో రైతు భరోసా ఎగవేతపై నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేదాకా ఈ ప్రభుత్వని వదలమణి తెలిపారు రైతు భరోసా ఇవ్వని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైన రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా నిరసన్లు చేస్తామని భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమలతో ఉద్యమం ఉధృతం చేస్తు ముందుకు వెళ్తామణి తెలిపారు కార్యక్రమం అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదర్శ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మెట్టు కుమార్, సోమిరెడ్డి , శ్రీకాంత్ గౌడ్ , అంజయ్య యాదవ్ , వివిధ గ్రామాల నుండి వచ్చిన, ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామాకమిటి అధ్యక్షులు,అను బంధ సంఘాల అధ్యక్షులు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట లో బి ఆర్ ఎస్ నిరసన కార్యక్రమం

**- రైతు భరోసా ఎగవేత ....అందుకే నిరసన**

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**



సదాశివపేట,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేటలో ఆదివారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పిలుపుమేరకు సంగారెడ్డి శాసన సభ్యుడు చింతాప్రభాకార్ ఆదేశంతో, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యములో రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు.రైతులతో కలసి బి ఆర్ ఎస్ పార్టి నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.ఎన్నికల సమయములో అమలు కానీ హామీలు చెప్పి గద్దె నెక్కిన తరువాత రైతులకు వర్షాకాలం పూర్తి అయిన రైతు భరోసా రైతులకు అందని ద్రాక్షలా మారిందని మండిపడ్డారు.రైతు 2 లక్ష ల రుణమాఫీ చేశామనీ ముఖ్యమంత్రి రెవంతురెడ్డి చెబుతుంటే,మరో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇంకా రుణ పూర్తి కాలేదు కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని చెప్పడాన్ని చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకరికి మాటపై ఒకరికి సఖ్యత లేదు అని ఇట్టే అర్థమవుతుంది. యిప్పటి కైన ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వాదారులకు యమగండంగా మారిన హోటల్ బోర్డు

**- జాతీయ రహదారి అధికారులు వెంటనే బోర్డును తొలగించాలని వాదారులు కోరుతున్నారు**




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 21 ( మెతుకు సీమ న్యూస్) : జాతీయ రహదారిపై రోడ్డు విస్తరణలో భాగంగా అన్ని రకాల బోర్డులు తీసివేయడం అందరికీ తెలిసిందే. కానీ సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి సమీపంలోని బాలాజీ ఆసుపత్రి సమీపంలో చౌరస్తాలో ఉన్న ఒక హోటల్ పరిధిలో ఉన్న ఒక బోర్డును ఇప్పటికీ తొలగించని జాతీయ రహదారి అధికారులు. ముఖ్యంగా జాతీయ రహదారి వెడల్పులో భాగంగా ఈ హోటల్ బోర్డు వల్ల ప్రయాణికులకు చాలా ఇబ్బందులు గురవుతున్నారు.ఇప్పటికైనా జాతీయ రహదారుల అధికారులు కానీ, కంది గ్రామపంచాయతీ అధికారులు ఈ బోర్డు తీయాలని వాహనదారులు కోరుచున్నారు.

# సిపిఐ (ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ







1. గొల్లపల్లి జయరాజు – జిల్లా కార్యదర్శి
2. బీరం మల్లేశం – జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
3. కె.రాజయ్య – " "
4. బి. రాంచందర్ – " "
5. ఎ.మానిక్ – " "
6. జి.సాయిలు – " "
7. ఎం.నర్సింలు – " "
8. వి.ప్రవీణ్ కుమార్ – జిల్లా కమిటీ సభ్యులు
9. ఎస్. మహిపాల్ " "
10. ఎం.యాదగిరి " "
11. డి. విద్యాసాగర్ " "
12. ఎం.రేవంత్ కుమార్ " "
13. బి. నాగేశ్వర్ రావు " "
14. పి.కృష్ణ " "
15. ఎన్.లలి

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com